RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

# హైదరాబాద్ ఎస్టేట్

తెలుగు దిన పత్రిక

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

hyderabadestate.co.in








సంపుటి -13 సంచిక - 441 | 5 బుధవారం ఆగస్టు 2026 | ఎడిటర్: బట్టు లక్ష్మీ నారాయణ | పేజీలు - 6 వెల రూ 5 /--


## రెండున్నరేళ్లలోనే ఆంధ్రప్రదేశ్‌కు

# రూ.19,619 కోట్లు

### : లోక్‌సభలో కేంద్రం వెల్లడి




ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం నుంచి భారీగా ఆర్థిక చేయూత లభించింది. "రాష్ట్రాలకు మూలధన పెట్టుబడుల కోసం ప్రత్యేక సహాయ పథకం" (ఎస్‌ఏఎస్‌సీఐ) కింద గత రెండున్నరేళ్ల కాలంలోనే రాష్ట్రానికి రూ.19,619 కోట్లు అందాయని కేంద్ర ప్రభుత్వం మంగళవారం నాడు లోక్‌సభలో ప్రకటించింది. 2020 నుంచి 2024 మధ్య గత వైసీపీ ప్రభుత్వం సాధించిన రూ. 11,386 కోట్లతో పోలిస్తే ఇది అధికమని ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది.వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ పార్లమెంటులో ఈ వివరాలను అధికారికంగా సమర్పించింది. ఆర్థిక క్రమశిక్షణను పాటించడం, ప్రాజెక్టుల ప్రతిపాదనలను సకాలంలో సిద్ధం చేసి సమర్థవంతంగా అమలు చేయడం వల్లే స్వల్ప కాలంలోనే ఎక్కువ నిధులను సాధించగలిగామని తెలుగుదేశం నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఒక ప్రకటనలో పేర్కొంది.కేంద్రం వెల్లడించిన వివరాల ప్రకారం, 2020-21 ఆర్థిక సంవత్సరం నుంచి ఇప్పటివరకు ఈ పథకం కింద ఆంధ్రప్రదేశ్‌కు మొత్తం రూ. 31,005.47 కోట్లు అందాయి. ఇందులో ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే రూ. 19,619 కోట్లు విడుదలయ్యాయి. 2024-25లో రూ. 7,901.56 కోట్లు, 2025-26లో రూ. 8,289.61 కోట్లు, 2026-27లో ఆగస్టు 1 నాటికి రూ. 3,428.14 కోట్లు మంజూరయ్యాయి. మూలధన వ్యయం కోసం రాష్ట్రాలకు 50 ఏళ్ల కాలపరిమితితో వడ్డీ లేని రుణాలను అందించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశం.గత ప్రభుత్వ హయాంలో 2020-21లో రూ. 688 కోట్లు, 2022-23లో రూ. 6,105 కోట్లు, 2023-24లో రూ. 4,090.81 కోట్లు ఈ పథకం కింద అందాయి. మరోవైపు, రాష్ట్ర విభజన జరిగిన 2014-15 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ లోటు రూ. 16,078.76 కోట్లుగా అకౌంటెంట్ జనరల్ నిర్ధారించినట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అదే ఎంపీకి ఇచ్చిన మరో సమాధానంలో తెలిపారు.ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనానుభవం, కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో మౌలిక సదుపాయాల అభివృద్ధిని వేగవంతం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. తద్వారా మరిన్ని పెట్టుబడులను ఆకర్షించి సమ్మిళిత వృద్ధిని సాధిస్తామని ధీమా వ్యక్తం చేసింది.

## అయోధ్య నిధుల కేసులో సాధువుల

# ప్రమేయం లేదు

### : సీఎం యోగి ఆదిత్యనాథ్



అయోధ్యలోని శ్రీరామ జన్మభూమి ఆలయ విరాళాల దుర్వినియోగం ఆరోపణల కేసులో సాధువులు, సంతుల ప్రమేయం ఏమీ లేదని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ స్పష్టం చేశారు. ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) సమర్పించిన ప్రాథమిక నివేదికలో ఈ విషయం వెల్లడైందని ఆయన మంగళవారం పేర్కొన్నారు.ఈ అంశంపై సమాజ్‌వాదీ పార్టీ, కాంగ్రెస్‌లు కేవలం రాజకీయ లబ్ధి కోసమే రాద్ధాంతం చేస్తున్నాయని యోగి ఆరోపించారు. ఉత్తరప్రదేశ్ ప్రతిష్ఠను మసకబార్చేందుకు, ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే విపక్షాలు ప్రయత్నిస్తున్నాయని ఆయన విమర్శించారు. అసెంబ్లీలో నిర్ణీత ఎజెండాపై చర్చ జరపకుండా, సభా కార్యక్రమాలకు అంతరాయం కలిగించడం అప్రజాస్వామికమని, రాజ్యాంగ విరుద్ధమని ఆయన వ్యాఖ్యానించారు.ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ వర్షాకాల సమావేశాల్లో ఈ అంశాన్ని ప్రస్తావిస్తామని విపక్షాలు ప్రకటించడంతో ఈ వివాదం మరోసారి ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ కేసు విచారణ నిమిత్తం ఐజీ కిరణ్ నేతృత్వంలో నూతన సిట్‌ను ఏర్పాటు చేసినట్లు జూలై 27న రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు విన్నవించింది. ఈ కేసుకు సంబంధించి దర్యాప్తు బృందం ఇప్పటివరకు ఎనిమిది మందిని అరెస్టు చేసినట్లు అధికారులు వెల్లడించారు.

## హైదరాబాద్ కు భారీ వర్ష సూచన.. ఎల్లో అలర్ట్ జారీ


బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా తెలంగాణలో వర్షాలు విరామం లేకుండా కురుస్తున్నాయి. వీటి ప్రభావంతో నేడు హైదరాబాద్ నగరం వ్యాప్తంగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు నగర ప్రజలను అప్రమత్తం చేస్తూ ఎల్లో అలర్ట్ జారీ చేసింది.
రాష్ట్రవ్యాప్తంగా ఆకాశం రోజంతా మేఘావృతమై ఉంటుందని, పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. నిన్న హైదరాబాద్‌తో పాటు ఉత్తర తెలంగాణ జిల్లాల్లో కుండపోత వర్షం ముంచెత్తింది. గడిచిన 24 గంటల్లో కామారెడ్డి జిల్లాలో అత్యధికంగా 18.2 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు కాగా... వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల్లోనూ భారీ వర్షపాతం నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. రోడ్లపైకి వస్తున్న వాహనదారులు, ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.



# తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానం

## తల్లి పాలే తొలి టీకా...

### -- డాక్టర్ వెంకటరమణ



Dr.K.Venkataramana MBBS
Medical Officer
PHC Rachaloor
Rangareddy

హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధి ఎల్బీనగర్
ఆగస్టు ఒకటవ తారీఖు నుండి ఏడవ తారీఖు వరకు నిర్వహించే ప్రపంచ తల్లిపాల వారోత్సవం సందర్భంగా ... తల్లిపాల గురించి డాక్టర్ వెంకటరమణ సారు గారు క్లుప్తంగా అందరికి అర్థం అయ్యే రీతిలో వివరించారుతల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానం అనే మాటలో అపారమైన నిజం దాగి ఉంది. శిశువు జన్మించిన క్షణం నుంచి అతని ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు బలమైన పునాది వేసేది తల్లిపాలే. ప్రతి సంవత్సరం ఆగస్టు 1 నుంచి 7 వరకు ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ తల్లిపాల వారోత్సవం నిర్వహిస్తారు. తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన పెంచడం, ప్రతి శిశువుకు తల్లిపాలు అందేలా చేయడం, తల్లులకు అవసరమైన సహకారం కల్పించడం ఈ వారోత్సవం ప్రధాన ఉద్దేశ్యం అని అన్నారు తల్లిపాలు శిశువుకు సహజసిద్ధమైన సంపూర్ణ ఆహారం. పుట్టిన వెంటనే వచ్చే పసుపు రంగు చిక్కటి పాలు శిశువుకు తొలి రక్షణ కవచంగా పనిచేస్తాయి అని ఇందులో ఉండే పోషకాలు, రోగనిరోధక శక్తిని పెంచే మూలకాలు శిశువును అనేక వ్యాధుల నుంచి కాపాడతాయి. వైద్య నిపుణులు పుట్టిన గంటలోపే తల్లిపాలు పట్టించడం ఎంతో ముఖ్యమని సూచించారు.మొదటి ఆరు నెలల పాటు శిశువుకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని వైద్యులు సూచిస్తున్నారు. నీరు, తేనె లేదా ఇతర ఆహారాలు అవసరం ఉండవు. ఆరు నెలల తర్వాత పోషకాహారంతో పాటు రెండేళ్లు లేదా అంతకంటే ఎక్కువకాలం తల్లిపాలు కొనసాగిస్తే పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు ఎంతో మేలు జరుగుతుంది.గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ తల్లిపాలపై కొన్ని అపోహలు కనిపిస్తుంటాయి. పుట్టిన వెంటనే వచ్చే తొలి పాలను పారబోయడం, ఆలస్యంగా పాలు పట్టించడం, అనవసరంగా డబ్బా పాలను ఆశ్రయించడం వంటి అలవాట్లు శిశువు ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతాయి అని ఈఅపోహలను తొలగించేందుకు గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉంది అని తల్లిపాలు శిశువుకు మాత్రమే కాదు, తల్లి ఆరోగ్యానికీ ఎంతో మేలు చేస్తాయి. ప్రసవానంతరం తల్లి త్వరగా కోలుకోవడానికి, అధిక రక్తస్రావాన్ని తగ్గించడానికి, కొన్ని రకాల క్యాన్సర్ల ప్రమాదాన్ని తగ్గించడానికి, తల్లి మరియు శిశువు మధ్య భావోద్వేగ బంధాన్ని బలోపేతం చేయడానికి తల్లిపాలు దోహదపడ తాయని ఉద్బోధించారు
.గ్రామీణ ప్రాంతాల్లో గర్భిణులు, బాలింతల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం అనేక సేవలు అందిస్తోంది. అంగన్‌వాడీ కేంద్రాలు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు గర్భిణులు, బాలింతలకు పోషకాహారం, తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ కీలక పాత్ర పోషిస్తున్నారు. గ్రామ ఆరోగ్య, పోషణ దినోత్సవాల ద్వారా తల్లులకు సలహాలు, శిశు సంరక్షణపై మార్గదర్శకాలు అందిస్తున్నారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించడం, పుట్టిన వెంటనే తల్లిపాలు పట్టించే విధానాన్ని అమలు చేయడం, తల్లులకు అవసరమైన సలహాలు ఇవ్వడం వంటి చర్యలు శిశు మరణాల తగ్గుదలకు తోడ్పడుతున్నాయి. జనని శిశు సంరక్షణకు సంబంధించిన పలు సంక్షేమ కార్యక్రమాలు కూడా గ్రామీణ కుటుంబాలకు ఉపయోగపడుతున్నాయి.
ప్రపంచ ఆరోగ్య సంస్థ, యునిసెఫ్ వంటి అంతర్జాతీయ సంస్థలు కూడా తల్లిపాల ప్రాధాన్యాన్ని నిరంతరం ప్రచారం చేస్తున్నాయి. తల్లిపాలు అందని పిల్లల్లో పోషకాహార లోపం, తరచూ ఇన్‌ఫెక్షన్లు, ఎదుగుదల సమస్యలు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు.
నేటి కాలంలో ఉద్యోగినుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో కార్యాలయాల్లో తల్లిపాలు అందించేందుకు అనుకూల వాతావరణం కల్పించడం కూడా సమాజ బాధ్యత గా గుర్తించాలని ప్రసూతి సెలవులు, తల్లిపాలు ఇవ్వడానికి ప్రత్యేక గదులు, కుటుంబ సభ్యుల సహకారం వంటి అంశాలు తల్లిపాల విజయవంతమైన కొనసాగింపుకు ఎంతో అవసరం.
ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ఆరోగ్యవంతమైన పిల్లలు అవసరం. ఆరోగ్యవంతమైన పిల్లల ఎదుగుదలకు తల్లిపాలే అత్యుత్తమ ప్రారంభం. ప్రతి కుటుంబం, ప్రతి గ్రామం, ప్రతి ఆరోగ్య కార్యకర్త తల్లిపాల ప్రాముఖ్యతను గుర్తించి ప్రతి శిశువుకు తొలి హక్కైన తల్లిపాలను అందేలా కృషి చేయాలి.తల్లిపాలే బిడ్డకు తొలి ఆహారం... తొలి టీకా... తొలి రక్షణ. తల్లిపాలను ప్రోత్సహించడం ద్వారా ఆరోగ్యవంతమైన భావితరాలకు మనమందరం బాటలు వేయగలం. ప్రపంచ తల్లిపాల వారోత్సవం సందేశం ప్రతి ఇంటికీ చేరి, ప్రతి శిశువు ఆరోగ్యంగా ఎదిగే సమాజ నిర్మాణమే ఈ వారోత్సవం యొక్క అసలు లక్ష్యం అని తెలియజేశారు.

RNI No Tel / 2012 /4241
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
5 బుధవారం ఆగస్టు 2026

# బకాయిలు వెంటనే విడుదల చేయాలి

## ఆగస్టు 6న 'చలో హైదరాబాద్' మహాధర్నాను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ పిలుపు



పరకాల, ఆగస్టు 04 హైదరాబాద్ ఎస్టేట్:
రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేసి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ డిమాండ్ చేశారు. ఆగస్టు 6న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించనున్న 'చలో హైదరాబాద్' మహాధర్నాను విద్యార్థులు పెద్దఎత్తున విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పరకాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదలలో జరుగుతున్న జాప్యం వల్ల వేలాది మంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని కోరారు. ఫీజు బకాయిల పేరుతో ప్రైవేట్ కళాశాలలు విద్యార్థుల విద్యా ధ్రువపత్రాలను నిలిపివేయడం, సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేయడం చట్టవిరుద్ధమని పేర్కొన్నారు. అలాంటి విద్యాసంస్థలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుని విద్యార్థుల హక్కులను పరిరక్షించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం చేపడుతున్న ఆగస్టు 6 మహాధర్నాలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ పరకాల పట్టణ అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్, జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ హేమంత్, సన్నీ, నాయకులు అజయ్, విజయ్, అరుణ్ కుమార్, సందీప్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# బాలుడి కుటుంబం కి గాయగ్ ట్రస్ట్ ఆర్థిక చేయూత



జయశంకర్ భూపాలపల్లి చిట్యాల మండల కేంద్రం కి చెందిన మాసు అనిల్ కుమారుడు డిన్న ఇటీవల వేడి నీళ్లు పడి వెంటిలేషన్ వెళ్లి సీరియస్ కండిషన్ లో హన్మకొండ లోని ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూన్న విషయం తెలుసుకున్న చిట్యాల మండల కేంద్రానికి చెందిన పాండ్రాల నవంత్ హైదరాబాద్ లో తనతో పాటు పని చేస్తున్న సహోద్యోగ్యులకు తెలియచేయగా గాయగ్ అనే ట్రస్ట్ ద్వారా నవంత్ స్నేహితులు అందరు కలిసి అరవై వేల (60000)రూపాయలను సమాకూర్చి ఈ రోజు బాధిత కుటుంబం మాస్ అనిల్ కుటుంబం కి అందచేశారు ఎక్కడో హైదరాబాద్ లో ఉన్న మిత్రులందరితో మాట్లాడి చిట్యాల గ్రామానికి చెందిన బాధితుడికి ఆర్థిక సహాయం అందేలా చేసిన నవంత్ కి బాధిత కుటుంబ సభ్యుడు అనిల్ ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా లినవంత్ మాట్లాడుతూ జరిగిన విషయం ని తెలియగానే నాతో పని చేసే సహోద్యుగులు ప్రతి ఒక్కరు స్పందించి సహాయం చేయడం జరిగింది అని వెంటనే స్పందించిన నా గాయగ్ ట్రస్ట్ ప్రెసిడెంట్ పిల్లాపాక మనోహర్,వైస్ ప్రెసిడెంట్ మధుకర్ పిల్లాపాక, ట్రష్టి వినోద్, నాతో పాటు ట్రస్ట్ మెంబెర్స్ మెరుగు సాయికృష్ణ, భాషరత్ అలీ ,శివ ,రాజన్ ,అలెగ్జా, తదితర మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలిపారు

# జూకల్ లక్ష్మీ విద్యానికేతన్ స్కూల్‌లో అంగరంగ వైభవంగా బోనాల వేడుకలు



జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం జూకల్ గ్రామంలోని లక్ష్మీ విద్యానికేతన్ స్కూల్లో బోనాల పండుగ వేడుకలను మంగళవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. తెలంగాణ సాంప్రదాయ సంస్కృతిని ప్రతిబింబించేలా విద్యార్థులు బోనాలు సమర్పిస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, జానపద నృత్యాలు, బోనాల వేషధారణలు అందరినీ ఆకట్టుకున్నాయి. చిన్నారులు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా ప్రదర్శనలు ఇవ్వడంతో తల్లిదండ్రులు, అతిథులు వారిని అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తరాల జనార్ధన్ మాట్లాడుతూ, విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించడం కూడా విద్యాసంస్థల బాధ్యత అని పేర్కొన్నారు.
ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సాంస్కృతిక విలువలను పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ స్వాత్విక, పద్మ, స్వప్న, , దివ్య, మాధురి, మాలతి తదితరులు, విద్యార్థుల, వారి తల్లిదండ్రులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# విమాన భద్రతపై రవిచంద్ర ప్రశ్న

## - ప్రయాణికుల రక్షణకు కఠిన మార్గదర్శకాలు అమల్లో ఉన్నాయన్న కేంద్రం



న్యూఢిల్లీ, ఆగష్టు 04 హైదరాబాద్ ఎస్టేట్:
విమాన ప్రయాణికుల భద్రత, విమానాల్లో క్రమశిక్షణ, ప్రయాణికుల పట్ల సిబ్బంది వ్యవహారశైలిపై కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నాయకుడు, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర రాజ్యసభలో ప్రశ్నించారు. దీనికి కేంద్ర పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి మురళీధర్ మొహోల్ లిఖితపూర్వక సమాధానం ఇస్తూ, ప్రయాణికులు, విమానాలు, విమానాశ్రయ ఆస్తుల భద్రత కోసం డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) కఠిన మార్గదర్శకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. విమానాల్లో క్రమశిక్షణకు భంగం కలిగించే, అవాంఛనీయ ప్రవర్తనను నియంత్రించేందుకు ప్రత్యేక నిబంధనలు అమల్లో ఉన్నాయని వెల్లడించారు. ప్రత్యేక అవసరాలున్న ప్రయాణికుల కోసం ప్రత్యేక భద్రతా మార్గదర్శకాలు అమలు చేస్తున్నామని, ప్రయాణికుల ఫిర్యాదుల పరిష్కారం కోసం 24 గంటల 'ప్యాసింజర్ అసిస్టెన్స్' కంట్రోల్ రూమ్ పనిచేస్తోందని మంత్రి తెలిపారు. విమానాల రాకపోకలు, సామానుల నిర్వహణ, రీఫండ్‌లు, ఇతర ఫిర్యాదులను డీజీసీఏ, ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, విమానయాన సంస్థలతో సమన్వయం చేస్తూ పరిష్కరిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రయాణికుల ఫిర్యాదుల సత్వర పరిష్కారం కోసం 'ఎయిర్ సేవా' పోర్టల్, మొబైల్ యాప్‌ను కూడా అందుబాటులో ఉంచినట్లు మంత్రి రవిచంద్రకు ఇచ్చిన సమాధానంలో వెల్లడించారు.

# కొత్త పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులను గుర్తించి పింఛన్లు మంజూరు చేయాలి.

### - కొత్త పింఛన్ల కొరకు 5 సంవత్సరాలుగా ఎదురుచూపులు ఇప్పుడైనా పింఛన్లు వచ్చేనా?

### - అధికారులు సర్పంచులు మండల సర్వసభ్య సమావేశంలో కొత్త పింఛన్ల గురించి తీర్మానం చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు పంపించాలి

### AYS రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య



దేశ రాష్ట్ర వ్యాప్తంగా కొత్త పింఛన్ల కొరకు గత ఐదు సంవత్సరాలుగా అర్హులైన లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారని వారికి ఇప్పటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల హాయంలో నైనా కొత్త పింఛన్ల కొరకు దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన వారిని గుర్తించి తక్షణమే కొత్త పింఛన్లు మంజూరు చేయాలని, మండల సర్వసభ్య సమావేశంలో మండల అధికారులు సర్పంచులు తీర్మానం చేసి జిల్లా కలెక్టర్కు రాష్ట్ర ప్రభుత్వానికి పంపించాలని అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య కోరారు మంగళవారం రోజున జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల నాయకుడు గురుకుంట్ల కిరణ్ అధ్యక్షతన మల్లయ్య మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అర్హులైన పింఛన్దారులు వృద్ధులు వికలాంగులు వితంతువులు ఒంటరి మహిళలు గత ఐదు సంవత్సరాల నుండి కొత్త పింఛన్ రాక ఇబ్బందులు పడుతున్నారని అధికారులకు ప్రజా ప్రతినిధులకు పింఛన్ల గురించి వినతి పత్రాలు ఇచ్చిన పట్టించుకో లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మూడు సంవత్సరాల నుంచి కొత్త పింఛన్లు ఇవ్వక గత ప్రభుత్వము మోసం చేసిందని , ఈ ప్రభుత్వమైనా పట్టించుకోని పింఛన్ల కొరకుదరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన వారిని గుర్తించి కొత్త పింఛన్లు ఈనెల 15 నుండి తప్పకుండా ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనియెడల రాబోయే రోజుల్లో ఈ ప్రభుత్వానికి కూడా తగిన బుద్ధి చెప్తామన్నారు. దావకాలలో మందులు తెచ్చుకోవడానికి కొత్త పింఛన్లు రాక డబ్బులు లేక అన్నమో రామచంద్ర అంటూ కాల కాలం వెల్లదీస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ వాదులు గుర్రపు తిరుపతి మాస్ రాజయ్య మొగిలి తదితరులు పాల్గొన్నారు.

# జననమరణ నమోదు బిల్లుకు బీఆర్ఎస్ మద్దతు

## - పేదలు, గిరిజనులకు ఇబ్బందులు లేకుండా అమలు చేయాలని రాజ్యసభలో రవిచంద్ర సూచన



న్యూఢిల్లీ, ఆగష్టు 04 హైదరాబాద్ ఎస్టేట్:
జననాలు, మరణాల నమోదు (సవరణ)2026 బిల్లుకు బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు ప్రకటించినట్లు రాజ్యసభ సభ్యుడు, బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నాయకుడు వద్దిరాజు రవిచంద్ర తెలిపారు. రాజ్యసభలో బిల్లుపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ, జనన ధ్రువీకరణ పత్రం ప్రతి పౌరుడికి తొలి చట్టబద్ధ గుర్తింపు పత్రం కాగా, మరణ ధ్రువీకరణ పత్రం వారసత్వం, ఆస్తి బదిలీ, పింఛన్, బీమా క్లెయిమ్‌ల వంటి చట్టపరమైన ప్రక్రియలకు కీలక ఆధారమని పేర్కొన్నారు. ఆలస్యంగా జరిగే నమోదుల విషయంలో ధృవీకరణ ప్రక్రియను బలోపేతం చేయడం అవసరమేనని, దీనివల్ల నకిలీ గుర్తింపులు, తప్పుడు పత్రాలు, అక్రమ హక్కుల వాదనలకు అడ్డుకట్ట పడుతుందని అభిప్రాయపడ్డారు. అయితే కఠిన నిబంధనల అమలుతో నిజమైన పేదలు, గిరిజనులు, మారుమూల ప్రాంతాల ప్రజలు ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో సంచార నమోదు శిబిరాలు, గ్రామస్థాయి నమోదు కేంద్రాలు ఏర్పాటు చేయడంతో పాటు విస్తృత ప్రజా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ప్రభుత్వ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, గుర్తింపు పొందిన ప్రైవేట్ ఆసుపత్రుల్లో నమోదయ్యే ప్రతి జననం, మరణం స్వయంచాలకంగా పౌర నమోదు వ్యవస్థలో నమోదయ్యే విధానాన్ని అమలు చేయాలని సూచించారు. ఆలస్యమైన నమోదు దరఖాస్తుల పరిష్కారానికి నిర్దిష్ట కాలపరిమితి, ఆన్‌లైన్ ట్రాకింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరిన రవిచంద్ర, గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో వంద శాతం నమోదు లక్ష్యంగా మరిన్ని సంస్కరణలు తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వానికి సూచించారు. ఈ బిల్లుకు తమ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు.

# వరంగల్ వైద్యరంగంపై ఫోకస్

## - సూపర్ స్పెషాలిటీతో పాటు ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధి పనులపై మంత్రులు కొండా సురేఖ, దామోదర రాజనర్సింహ ఉన్నతస్థాయి సమీక్ష





హైదరాబాద్, ఆగష్టు 04 హైదరాబాద్ ఎస్టేట్:
ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలకు నాణ్యమైన, అత్యాధునిక వైద్య సేవలను మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపడుతున్న ఆరోగ్య మౌలిక వసతుల అభివృద్ధి కార్యక్రమాలపై అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహతో కలిసి సచివాలయంలోని ఆయన కార్యాలయంలో ఉన్నతస్థాయి సమగ్ర సమీక్ష నిర్వహించారు. సమావేశంలో వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనుల పురోగతితో పాటు ఎంజీఎం ఆసుపత్రి, ప్రభుత్వ కంటి ఆసుపత్రి, కాకతీయ మెడికల్ కాలేజీ, వర్ధన్నపేట ఏరియా ఆసుపత్రి సహా ఉమ్మడి జిల్లా పరిధిలోని ప్రభుత్వ వైద్య సంస్థల్లో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా సమీక్షించారు. ఆసుపత్రుల మౌలిక వసతుల బలోపేతం, ఆధునిక వైద్య పరికరాల ఏర్పాటు, వైద్య సేవల విస్తరణ, పడకల సంఖ్య పెంపు, ప్రత్యేక వైద్య విభాగాల అభివృద్ధి, ప్రజలకు మరింత నాణ్యమైన, అందుబాటులో ఉండే వైద్య సేవలు కల్పించేందుకు అవసరమైన చర్యలపై అధికారులతో సవివరంగా చర్చించారు. అలాగే కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులో పూర్తి చేసే అంశంపైనా దృష్టి సారించారు. వరంగల్‌ను రాష్ట్రంలోనే అత్యాధునిక వైద్య సేవల కేంద్రంగా అభివృద్ధి చేయాలనే ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాలను మరింత మెరుగుపరచడంతో పాటు ప్రజలకు సమర్థవంతమైన వైద్య సేవలు అందేలా కార్యాచరణను వేగవంతం చేయాలని సమావేశంలో చర్చించారు. ఈ సమీక్ష సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలు యశస్విని రెడ్డి, కడియం శ్రీహరి, నాగరాజు, నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాశ్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి క్రిస్టినా చోంగ్తూ, శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# దళిత క్రైస్తవులకు ఎస్సీ హక్కులు కల్పించాలి

## - వరంగల్‌లో రెండో రోజుకు చేరిన నిరాహార దీక్షలు..
## - కేంద్ర ప్రభుత్వాన్ని కోరిన నాయకులు



వరంగల్, ఆగష్టు 04 హైదరాబాద్ ఎస్టేట్:
దళిత క్రైస్తవులకు రాజ్యాంగబద్ధ హక్కులు, షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) హోదా, రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ దళిత క్రైస్తవ ఐక్యవేదిక ఆధ్వర్యంలో వరంగల్ పోచమ్మ మైదానంలో చేపట్టిన శాంతియుత నిరాహార దీక్షలు రెండో రోజుకు చేరుకున్నాయి. ఈర్ల కుమార్ మాదిగ ఆధ్వర్యంలో కొనసాగుతున్న దీక్షా శిబిరాన్ని పలువురు కాంగ్రెస్ నాయకులు సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా ఎస్సీ కాంగ్రెస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి మత స్వేచ్ఛను కల్పించినప్పటికీ, 1950 రాష్ట్రపతి ఉత్తర్వు కారణంగా క్రైస్తవ మతాన్ని స్వీకరించిన దళితులు ఎస్సీ హోదా కోల్పోతున్నారని పేర్కొన్నారు. ఈ అంశాన్ని రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. వరంగల్ జిల్లా ఎస్సీ కాంగ్రెస్ వైస్ చైర్మన్, గొర్రెకుంట మాజీ ఎంపీటీసీ సభ్యుడు పోలేపాక సుమన్ మాట్లాడుతూ, మతం మారినంత మాత్రాన దళితుల సామాజిక, ఆర్థిక పరిస్థితులు లేదా వారు ఎదుర్కొనే వివక్ష మారదన్నారు. అందువల్ల దళిత క్రైస్తవులకు కూడా ఎస్సీ హక్కులు, రిజర్వేషన్లు, రాజ్యాంగ పరిరక్షణలు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ల్యాదల్ల సంపత్ మాట్లాడుతూ, దళిత క్రైస్తవులకు ఎస్సీ హక్కులు కల్పించాలని రంగనాథ్ మిశ్రా కమిషన్ సహా పలు కమిషన్లు చేసిన సిఫారసులను కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. 1950 రాష్ట్రపతి ఉత్తర్వులో అవసరమైన సవరణలు చేసి దళిత క్రైస్తవులకు రాజ్యాంగబద్ధ హక్కులు, ఎస్సీ హోదా, సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. 15వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి ఎలగొండ ప్రవీణ్ మాట్లాడుతూ, ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే ఈ అంశంపై నిర్ణయం తీసుకుని దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించే చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. దీక్షా శిబిరంలో దళిత క్రైస్తవుల రాజ్యాంగ హక్కుల పరిరక్షణ, సమాన అవకాశాల కల్పన, సంక్షేమ పథకాల అమలుపై నాయకులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

## రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో శ్రీ శ్రీ శ్రీ వనదుర్గ దేవి బోనాల సంబరాల సందడి



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఆగస్టు 4:-
రంగారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయంలో మంగళవారం శ్రీ శ్రీ వనదుర్గ దేవి బోనాల పండుగను ఉద్యోగులు భక్తిశ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహించారు. కార్యాలయ ప్రాంగణం పండుగ వాతావరణంతో కళకళలాడగా, మహిళా ఉద్యోగులు సంప్రదాయ దుస్తులు ధరించి అమ్మవారికి బోనం సమర్పించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, రాష్ట్రంలో శాంతి, సుభిక్షాలు నెలకొనాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు ఒకరినొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు. అమ్మవారి ఆలయ ఆవరణను రంగురంగుల ముగ్గులు, పూలతో అలంకరించడంతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. బోనాల సంప్రదాయాన్ని ప్రతిబింబించే విధంగా నిర్వహించిన ఈ వేడుకలో మహిళా ఉద్యోగులతో పాటు పురుష ఉద్యోగులు కూడా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం
చేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను కార్యాలయ స్థాయిలో నిర్వహించడం ఆనందదాయకమని పలువురు ఉద్యోగులు అభిప్రాయపడ్డారు. ఉద్యోగుల ఐక్యత, పరస్పర సహకారాన్ని పెంపొందించే ఇటువంటి వేడుకలు కార్యాలయాల్లో సానుకూల వాతావరణాన్ని ఏర్పరుస్తాయని పేర్కొన్నారు.

# ఓటర్ల జాబితా సవరణపై ఎమ్మెల్యే సమీక్ష






హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఆగస్టు 4:-
ఇబ్రహీంపట్నం: సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను అత్యంత బాధ్యతగా చేపట్టాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి పార్టీ నాయకులు, బూత్ స్థాయి ప్రతినిధులకు సూచించారు. మంగళవారం తొర్రూర్‌లోని క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో 'బీ' బ్లాక్ పరిధిలోని అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, తుర్కయంజాల్, తొర్రూర్, పెద్దఅంబర్‌పేట్, కుంట్లూర్ డివిజన్లకు చెందిన బీఎల్ఏలు, సూపర్‌వైజర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఎస్ఐఆర్ గడువు పొడిగించిన నేపథ్యంలో ఇప్పటివరకు చేపట్టిన కార్యక్రమాలు, క్షేత్రస్థాయి పరిస్థితులు, ఎదురవుతున్న సమస్యలపై ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. ప్రతి అర్హులైన ఓటరు పేరు జాబితాలో కొనసాగేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా పేదలు, బడుగు, బలహీన వర్గాల ఓట్లు తొలగిపోకుండా అప్రమత్తంగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. ఓటర్లతో నిరంతరం సమన్వయం కొనసాగిస్తూ, ఫారాల సేకరణ, ధృవీకరణ, డిజిటలీకరణ ప్రక్రియలను గడువులోపు పూర్తి చేయాలని సూచించారు. ఎన్యూమరేషన్ ఫారాలను బూత్ స్థాయి అధికారులకు సకాలంలో అందజేసి ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు. బీఎల్ఏలు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పరస్పర సహకారంతో ప్రతి బూత్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, నిర్లక్ష్యానికి తావులేకుండా పనిచేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు.

# అనుమతుల్లేక మన్నెగూడలో కాఫీ సెంటర్ నిర్మాణం, టౌన్ ప్లానింగ్ మౌనమెందుకు



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఆగస్టు 4:-

ఆదిభట్ల: రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల సర్కిల్ పరిధిలోని మన్నెగూడలో నిర్మాణంలో ఉన్న ఓ ఫిల్టర్ కాఫీ సెంటర్ షెడ్డు స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. సంబంధిత శాఖల నుంచి అవసరమైన అనుమతులు పొందకుండానే నిర్మాణ పనులు కొనసాగుతున్నాయంటూ స్థానికులు ఆరోపిస్తున్నారు. మొదట చిన్న స్థాయిలో ప్రారంభమైన నిర్మాణం క్రమంగా విస్తరిస్తూ ప్రస్తుతం పెద్ద షెడ్డు రూపుదిద్దుకోవడంతో ప్రజలు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. స్థానికుల కథనం ప్రకారం, ఈ నిర్మాణంపై పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు కనిపించలేదని చెబుతున్నారు.
నిర్మాణ పనులు కొనసాగుతున్నా జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు తనిఖీలు నిర్వహించకపోవడం, నిబంధనల అమలుపై స్పందించకపోవడంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.
సాధారణ ప్రజలు చిన్న నిర్మాణాలకు కూడా అనుమతులు పొందేందుకు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో, భారీ నిర్మాణం నిరాటంకంగా కొనసాగడం వెనుక కారణాలేమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు దృష్టి సారించి నిర్మాణానికి సంబంధించిన అనుమతులు, నిబంధనల అమలును సమగ్రంగా పరిశీలించాలని వారు కోరుతున్నారు. ఒకవేళ నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు తేలితే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే ఈ అంశంపై జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ విభాగం అధికారికంగా స్పందించి వాస్తవ పరిస్థితిని ప్రజలకు వెల్లడించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఆత్మకూరు విద్యుత్ శాఖ ఏఈగా సుదర్శన్

## బాధ్యతలు స్వీకరించిన నూతన అధికారికి ఘన స్వాగతం



ఆత్మకూరు, ఆగష్టు 04 హైదరాబాద్ ఎస్టేట్:
ఆత్మకూరు విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ)గా ఎం. సుదర్శన్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పరకాల అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ (ఏడీఈ) దేవేందర్, కమర్షియల్ ఏఈ భరత్ కుమార్, దామెర, పరకాల, శాయంపేట, నడికూడ అసిస్టెంట్ ఇంజినీర్లు రమేష్, రాజు, చొక్కారావు, లక్ష్మణ్, సబ్ ఇంజనీర్ రాహుల్ పాల్గొన్నారు. అలాగే ఆత్మకూరు సీనియర్ లైన్ ఇన్‌స్పెక్టర్ గోవర్ధన్ రెడ్డి, లైన్ ఇన్‌స్పెక్టర్ సోమ్లా, లైన్‌మెన్లు రవి, లింగమూర్తి, సంతోష్ బాబు, అసిస్టెంట్ లైన్‌మెన్లు రాజేందర్, వరుణ్ గౌడ్, కర్ణాకర్, రాజు, కిరణ్, వెంకటేష్, అర్జున్, మేఘరాజు తదితరులు హాజరయ్యారు. అనంతరం నూతన ఏఈ ఎం. సుదర్శన్‌ను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# విద్యార్థుల్లో భద్రతపై షీ టీమ్ అవగాహన




హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఆగస్టు 4:-
చేవెళ్ల, శ: ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని చేవెళ్ల పోలీథస్ స్టేషన్ శీ టీమ్ ఆధ్వర్యంలో చేవెళ్లలోని బీజేఆర్ పారామెడికల్ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొని మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణ, చట్టాలపై విలువైన సమాచారం తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శీ టీమ్ సిబ్బంది మహిళలు, బాలికలు ఎదుర్కొనే సమస్యల పరిష్కారానికి శీ టీమ్ అందిస్తున్న సేవలు, ఫిర్యాదులు నమోదు చేసే విధానం గురించి వివరించారు. బాలలపై లైంగిక నేరాల నిరోధక చట్టం (పోక్సో2012), బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, మహిళల అక్రమ రవాణా నివారణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే చైల్డ్ హెల్ప్‌లైన్1098, మహిళా హెల్ప్‌లైన్181, సైబర్ నేరాల ఫిర్యాదుల కోసం 1930, అత్యవసర సేవల కోసం 100, 112 నంబర్ల వినియోగాన్ని వివరించారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలు, వాటిపై సమాచారం అందించేందుకు ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్ గురించి కూడా విద్యార్థులకు తెలియజేశారు. అదనంగా టి-సేఫ్ యాప్ ఉపయోగాలు, ఫ్యూచర్ సిటీ శీ టీమ్ హెల్ప్‌లైన్ సేవల గురించి వివరించి, ఎలాంటి వేధింపులు లేదా అనుమానాస్పద సంఘటనలు ఎదురైనా వెంటనే పోలీసులను లేదా సంబంధిత హెల్ప్‌లైన్‌లను సంప్రదించాలని సూచించారు. మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని శీ టీమ్ సిబ్బంది పిలుపునిచ్చారు.

## రాగన్నగూడ సమస్యల పరిష్కారానికి వినతి పత్రం అందజేసిన ఎలిమినేటి నరసింహారెడ్డి



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఆగస్టు 4:-
రాగన్నగూడ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని తొర్రూరు జీహెచ్ఎంసీ 53, 56 డివిజన్ల బీజేపీ అధ్యక్షుడు ఎలిమినేటి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం ఆదిభట్ల సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సత్యనారాయణ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ, రాగన్నగూడ జెడ్పీ రహదారి భారీ గుంతలతో దెబ్బతిని వాహనదారులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రమాదాలకు ఆస్కారం లేకుండా వెంటనే రహదారి మరమ్మతులు చేపట్టి నూతన రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభించాలని కోరారు. అలాగే రాగన్నగూడసాగర్ జాతీయ రహదారిపై ఇబ్రహీంపట్నం వైపు ప్రయాణించే ప్రయాణికుల కోసం బస్సు నిలయం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇంజాపూర్ తిరుమల కాలనీలో పార్కు కోసం కేటాయించిన స్థలంలో జరిగిన ఆక్రమణలను తొలగించి, ఆ స్థలాన్ని ప్రజల వినియోగానికి పరిరక్షించాలని అధికారులను కోరారు. వినతిపై సానుకూలంగా స్పందించిన డిప్యూటీ కమిషనర్ సమస్యలను పరిశీలించి నిబంధనల మేరకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంచనని దాస్, గుండా కృష్ణ, శ్రీనివాస్ నందగిరి, సురేష్ నందగిరితో పాటు పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## రాగన్నగూడ సమస్యల పరిష్కారానికి వినతి పత్రం అందజేసిన ఎలిమినేటి నరసింహారెడ్డి



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఆగస్టు 4:-
రాగన్నగూడ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని తొర్రూరు జీహెచ్ఎంసీ 53, 56 డివిజన్ల బీజేపీ అధ్యక్షుడు ఎలిమినేటి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం ఆదిభట్ల సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సత్యనారాయణ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ, రాగన్నగూడ జెడ్పీ రహదారి భారీ గుంతలతో దెబ్బతిని వాహనదారులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రమాదాలకు ఆస్కారం లేకుండా వెంటనే రహదారి మరమ్మతులు చేపట్టి నూతన రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభించాలని కోరారు. అలాగే రాగన్నగూడసాగర్ జాతీయ రహదారిపై ఇబ్రహీంపట్నం వైపు ప్రయాణించే ప్రయాణికుల కోసం బస్సు నిలయం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇంజాపూర్ తిరుమల కాలనీలో పార్కు కోసం కేటాయించిన స్థలంలో జరిగిన ఆక్రమణలను తొలగించి, ఆ స్థలాన్ని ప్రజల వినియోగానికి పరిరక్షించాలని అధికారులను కోరారు. వినతిపై సానుకూలంగా స్పందించిన డిప్యూటీ కమిషనర్ సమస్యలను పరిశీలించి నిబంధనల మేరకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంచనని దాస్, గుండా కృష్ణ, శ్రీనివాస్ నందగిరి, సురేష్ నందగిరితో పాటు పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
5 బుధవారం ఆగస్టు 2026

## భద్రాచలంలో తెలుగు రాష్ట్రాల భజన పోటీల్లో చల్లగరిగ శివరామకృష్ణ భజన మండలికి ఘన సత్కారం



హైదరాబాద్ ఎస్టేట్ చిట్యాల ప్రతినిధి: మ్యాదరి సునీల్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, చిట్యాల మండలం: భద్రాచలంలో నిర్వహించిన తెలుగు రాష్ట్రాల భజన పోటీల సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా, చిట్యాల మండలం, చల్లగరిగ గ్రామానికి చెందిన శివరామకృష్ణ భజన మండలి సభ్యులు తమ ప్రతిభతో విశేష గుర్తింపు పొందారు. ఈ సందర్భంగా భజన మండలి సభ్యులను ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త డాక్టర్ కె. కృష్ణచైతన్య స్వామీజీ ఘనంగా సత్కరించి, ప్రశంసాపత్రాన్ని అందజేశారు. భజన సంప్రదాయాన్ని పరిరక్షిస్తూ ఆధ్యాత్మిక విలువలను ప్రజల్లో చాటిచెప్పడంలో మండలి సభ్యులు చేస్తున్న సేవలు అభినందనీయమని స్వామీజీ ప్రశంసించారు. ఈ సత్కారం చల్లగరిగ గ్రామంతో పాటు జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు గర్వకారణంగా నిలిచిందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని మరిన్ని విజయాలు సాధించాలని గ్రామ పెద్దలు, భక్తులు భజన మండలి సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా జక్కిడి రఘువీర్ రెడ్డి జన్మదిన వేడుకలు



హైదరాబాద్ స్టేట్ ప్రతినిధి ఎల్బీనగర్ ఆగస్టు 4 :
మన్సూరాబాద్ డివిజన్ బి ఆర్ ఎస్ యువ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమంలో ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొని జక్కిడి రఘువీర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మన్సూరాబాద్ డివిజన్ రఘువీర్ రెడ్డి విజయశ్రీ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసుకున్న వ్యక్తిగత కార్యాలయాన్ని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ప్రారంభోత్సవం చేశారు . అనంతరం కార్యక్రమంలో సీనియర్ భారస పార్టీ నాయకులు,ఉద్యమకారులు,కార్యకర్తలు,అభిమానులు,స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు రఘువీర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎమ్మార్పీఎస్ క్యాతనపల్లి మున్సిపల్ పట్టణ కమిటీ సమావేశం నూతన యంయస్ఎఫ్ బాధ్యుల ఎన్నిక



హైదరాబాద్ ఎస్టేట్ ఆగష్టు 04
మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక సింగరేణి ఠాగూర్ స్టేడియంలో యోగా హాల్లో ఎమ్మార్పీఎస్ పట్టణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంచిర్యాల జిల్లా ఇంచార్జ్ లింగంపల్లి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లింగంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ క్యాతనపల్లి మున్సిపాలిటీలోని 22 వార్డులకు త్వరలోనే నూతన కమిటీలను ఎన్నుకోవడం జరుగుతుందని వెల్లడించారు. అనంతరం జిల్లా ఇన్చార్జ్ లింగంపల్లి శ్రీనివాస్, జీడి సారంగం, రాచర్ల సురేష్, పుల్లూరి కళ్యాణ్, కన్నూరి రాజేందర్, కాదాసి సంపత్, సరిగొమ్ముల రమేష్ ల ఆధ్వర్యంలో నూతన మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ (మీఫ్) క్యాతనపల్లి మున్సిపాలిటీ కమిటీని ప్రకటించారు. మీఫ్ మున్సిపాలిటీ ఇన్చార్జిగా మారపల్లి సాయికుమార్, కో ఇన్చార్జిలుగా రేణికుంట్ల సాయి అఖిల్, కవంపల్లి ప్రవీణ్, రేణికుంట్ల విద్యాసాగర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీనియర్ నాయకులు ఆర్ముల్ల పోశం, కౌన్సిలర్లు కొప్పర్తి రాజశేఖర్, మంతిని మల్లమ్మ, ఎమ్ ఎస్ పి నాయకులు ఎల్లేసాని శ్రీనివాస్, దొమ్మటి రాజు, ఎంఈఎఫ్ నాయకులు ఎల్లేసాని అజయ్, రాచర్ల తారక్, గుడిసెల హాసీన్, కిరణ్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ నిధులతో సీసీ రోడ్డు వేయాలి

### - బాట పేరుతో అక్రమ వసూళ్లను అరికట్టాలి
### - సీపీఎం మండల కార్యదర్శి వజ్జే శ్రీనివాస్



హైదరాబాద్ ఎస్టేట్ అర్వపల్లి (ప్రతినిధి)
జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని తుంగగూడెం ఇసుక రీచ్‌లో నిర్వహిస్తున్న 'మన ఇసుక వాహనం' పథకం క్వారీకి జిల్లా కలెక్టర్ నిధులతో సీసీ రోడ్డు (బాట) నిర్మించాలని, బాట ఏర్పాటు పేరుతో ట్రాక్టర్ యజమానుల నుంచి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఎం జాజిరెడ్డిగూడెం మండల కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. సామాన్య ప్రజల ఇసుక అవసరాలను తీర్చడంతో పాటు నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తున్న 'మన ఇసుక వాహనం' పథకం అభినందనీయమన్నారు. అయితే క్వారీకి వెళ్లే బాటను జిల్లా కలెక్టర్ నిధులతో నిర్మించాల్సి ఉండగా, అదే పేరుతో కొందరు ట్రాక్టర్ యజమానుల నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు సమాచారం ఉందని తెలిపారు. దీనిపై వెంటనే విచారణ జరిపి అక్రమ వసూళ్లను అరికట్టాలని కోరారు. అలాగే క్వారీకి సీసీ రోడ్డు నిర్మాణాన్ని యుద్ధప్రాతిపదికన చేపట్టి, పథకం నిరంతరాయంగా కొనసాగేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో సీపీఎం జాజిరెడ్డిగూడెం మండల కార్యదర్శి వజ్జే శ్రీనివాస్, మండల నాయకులు శిగ వెంకన్న, శిగ శ్రీకాంత్, శిగ వినయ్, సి. హెచ్. రమణ తదితరులు పాల్గొన్నారు.

## గురుపూజోత్సవంలో సీనియర్ న్యాయవాదులకు ఘన సత్కారం



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఆగస్టు 4:-
ఇబ్రహీంపట్నం బార్ అసోసియేషన్‌కు చెందిన సీనియర్ న్యాయవాదుల సేవలను గుర్తిస్తూ న్యాయవాది రంగారెడ్డి జిల్లా యూనిట్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవాన్ని పురస్కరించుకుని ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. నాలుగు దశాబ్దాలకు పైగా న్యాయవృత్తిలో విశిష్ట సేవలందించిన జి. సత్యవీర్ రెడ్డి, ఎం. రఘునందన్ రెడ్డి, డి. మోహన్ రెడ్డి, మొహమ్మద్ గులాం హైదర్‌లను శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించి వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ౩ఎ అదనపు జిల్లా న్యాయమూర్తి జి. ప్రవీణ్ కుమార్, అదనపు సీనియర్ సివిల్ జడ్జి రిటాలా చంద్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మరుతి ప్రసాద్ మాట్లాడుతూ, సీనియర్ న్యాయవాదులు యువ న్యాయవాదులకు మార్గదర్శకులని, వారి అనుభవం, నైతిక విలువలు న్యాయవృత్తికి బలమైన పునాదులని పేర్కొన్నారు. జూనియర్ న్యాయవాదులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం అవసరమని సూచించారు.

సభకు అధ్యక్షత వహించిన న్యాయవాది పరిషత్ జిల్లా అధ్యక్షుడు కె. రాజీవ్ రెడ్డి మాట్లాడుతూ, న్యాయరంగంలో విశేష కృషి చేసిన సీనియర్ న్యాయవాదులను సత్కరించడం గౌరవకరమైన విషయమని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ముద్దం వెంకటేశం మాట్లాడుతూ, సీనియర్ న్యాయవాదుల అనుభవం యువతకు స్ఫూర్తినిస్తుందని, న్యాయవాది రాజ్యాంగ పరిరక్షకుడిగా సమాజానికి సేవ చేసే మహత్తర బాధ్యతను నిర్వర్తిస్తాడని తెలిపారు.

కార్యక్రమంలో న్యాయవాది పరిషత్ జాతీయ కార్యవర్గ సభ్యుడు గౌరీశ్, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ కుమార్, మహిళా కార్యదర్శి శ్రావ్యా రెడ్డి, ఇబ్రహీంపట్నం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు, సీనియర్ న్యాయవాదులు, జూనియర్ న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని సన్మానితులను అభినందించారు. కార్యక్రమం విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ న్యాయవాది పరిషత్ రంగారెడ్డి జిల్లా యూనిట్ కృతజ్ఞతలు తెలిపింది.

## పేదలకు ఉచిత కంటి అద్దాల పంపిణీ



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఆగస్టు 4:-
అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలోని తుర్కయంజాల్ మున్సిపాలిటీ రొక్కం సత్తిరెడ్డి గార్డెన్‌లో మంగళవారం బి.ఆర్.ఆర్. ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి అద్దాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఫౌండేషన్ చైర్మన్ బూడిద రామ్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు కంటి అద్దాలను అందజేశారు. ఈ సందర్భంగా బూడిద రామ్‌రెడ్డి మాట్లాడుతూ, గతంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య పరీక్షల ద్వారా కంటి సమస్యలతో బాధపడుతున్న వారిని గుర్తించి, అవసరమైన వారికి తగిన వైద్యసేవలు అందించామని తెలిపారు. శస్త్రచికిత్స అవసరమైన వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించగా, శస్త్రచికిత్స అవసరం లేని 106 మందికి కంటి అద్దాలను అందజేశామని చెప్పారు. అలాగే 30 మంది పేద రోగులకు ఉచిత కంటి శస్త్రచికిత్సలు నిర్వహించడంతో పాటు అవసరమైన మందులను కూడా ఉచితంగా అందించినట్లు వివరించారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా వైద్యం చేయించుకోలేని నిరుపేదలకు చేయూత అందించడం తమ ఫౌండేషన్ ప్రధాన లక్ష్యమని, భవిష్యత్తులోనూ ఇటువంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు గుండ్ల రాజిరెడ్డి, అమరేందర్‌రెడ్డి, ధనుంజయ్‌రెడ్డి, నక్క జంగయ్య గౌడ్, భాస్కర్‌రెడ్డి, శ్రీనివాస్ చౌదరి, ఆంజనేయులు, డాక్టర్ బోసుపల్లి నందకుమార్, చంద్రశేఖర్, మడుపు గోపాల్, పున్నం రాము, మంగ ఐలేష్, గొరిగి రమేష్, శ్రీనివాస్‌రెడ్డి, లింగారెడ్డి, అశ్వాల బాలరాజ్, సద్దాం, వట్టిపెల్లి రాంరెడ్డి, మాచర్ల శంకర్, జుబూర్ కుమార్, శివతో పాటు బి.ఆర్.ఆర్. ఫౌండేషన్ సభ్యులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కబడ్డీ విజేతలకు బహుమతులు అందజేసిన నోముల కార్తీక్ గౌడ్



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఆగస్టు 4:-
తుర్కయంజాల్ డివిజన్ పరిధిలోని ఓ ప్రైవేటు పాఠశాలలో భగత్ సింగ్ స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్ స్కూల్ కబడ్డీ ఛాంపియన్‌షిప్‌సీజన్1 ముగింపు కార్యక్రమం ఉత్సాహభరితంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ నాయకుడు నోముల కార్తీక్ గౌడ్ విజేతలకు కప్పులు, పతకాలు, ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కబడ్డీ భారతదేశపు సంప్రదాయ క్రీడగా ప్రత్యేక గుర్తింపు పొందిందని పేర్కొన్నారు. విద్యార్థుల్లో శారీరక దృఢత్వం, మానసిక స్థైర్యం, జట్టు స్ఫూర్తి, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందించడంలో కబడ్డీ వంటి క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ప్రస్తుతం కృత్రిమ మేధను, మొబైల్ వినియోగం అధికంగా పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులను క్రీడల వైపు మళ్లించేందుకు ఇలాంటి పోటీలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. చదువుతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వాలని, క్రీడల్లో రాణించే యువతకు మరిన్ని అవకాశాలు కల్పించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి టోర్నమెంట్లు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించే ప్రతి కార్యక్రమానికి తమ పూర్తి సహకారం ఉంటుందని నోముల కార్తీక్ గౌడ్ హామీ ఇచ్చారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన భగత్ సింగ్ స్పోర్ట్స్ అకాడమీ నిర్వాహకులను ఆయన అభినందిస్తూ, ఆహ్వానించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రైవేటు పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, క్రీడాకారులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని విజేతలను అభినందించారు.

## అబ్దుల్ మజీద్ జయంతి వేడుకలలో భాగంగా విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిళ్ల పంపిణీ




హైదరాబాద్ ఎస్టేట్ ఆగష్టు 04
సామాజిక సేవకుడు అబ్దుల్ మజీద్ 63వ జయంతిని పురస్కరించుకుని మంచిర్యాల జిల్లా మందమర్రి మండలంలోని రామకృష్ణపూర్ పట్టణంలో ని పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిళ్లను పంపిణీ చేశారు. కాంగ్రెస్ మైనార్టీ టౌన్ అధ్యక్షుడు సయ్యద్ అఫ్జల్ లాడెన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 35 మంది విద్యార్థులకు వాటర్ బాటిళ్లను అందజేశారు. ఈ సందర్భంగా సయ్యద్ అఫ్జల్ లాడెన్ మాట్లాడుతూ అబ్దుల్ మజీద్ విద్యా, సామాజిక రంగాల్లో అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. తవక్కల్ స్కూల్ వ్యవస్థాపకుడిగా పేద విద్యార్థులకు ఉచితంగా నాణ్యమైన విద్యను అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపారని గుర్తుచేసుకున్నారు. విద్యతో పాటు నైతిక విలువలను బోధిస్తూ ఎంతోమంది భవిష్యత్తుకు ఆయన బలమైన పునాది వేశారని తెలిపారు. సమాజంలోని నిరుపేదలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ అనేక సేవా కార్యక్రమాలు చేపట్టిన అబ్దుల్ మజీద్ సేవా స్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధనలో భాగంగానే విద్యార్థులకు ఉపయోగపడేలా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో క్యాతనపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ సంధ్యారాణి, రాజా రమేష్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రముఖులు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పసి పిల్లలకు అమ్మ పాలు అమృతమైనవి





హైదరాబాద్ ఎస్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి ఆగస్టు 4
గంగారం గ్రామపంచాయతీ అంగన్వాడీ కేంద్రంలో ఏటా ఆగస్టు 1 నుండి 7వ తారీకు వరకు తల్లిపాలు వారోత్సవాలు నిర్వహిస్తూ తల్లిపాల ప్రముఖత ఆరోగ్య నిరోధక శక్తి ఆరోగ్యకరమైన ఎదుగుదలకు దీర్ఘకాలిక ఆరోగ్యం పై అవగాహన కల్పించడం పుట్టిన మొదటి రోజు గంటలోనే తల్లిపాలు ఇవ్వడం ద్వారా నవజాతి శిశు మరణాలు తగ్గించవచ్చు దీనిపై సామాజిక కుటుంబం భాగ్య సామలు అవగాహన కల్పించడం

అమ్మ పాలు అమృతమైనది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్ ఉప సర్పంచ్ మహేందర్ వార్డ్ మెంబర్స్ ఏం మోహన్ ఏం రవి ఏం శ్రీనివాస్ ఏం భాస్కర్ అంగన్వాడీ మండల్ సూపర్వైజర్ విద్యావతి అంగన్వాడీ టీచర్స్ అనిత స్కూల్ టీచర్ సురేష్ తదితులు పాల్గొన్నారు

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in



# ప్రజాస్వామ్యాన్ని కాపాడిన మేము కమిషనర్ నుండి ప్రజలను కాపాడుకుంటాం

## డాక్టర్ రాజా రమేష్



హైదరాబాద్ ఎస్టేట్ ఆగష్టు 04
మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీలో ఏమి జరుగుతుంది! అర్హత లేని మున్సిపల్ కమిషనర్ మురళి కృష్ణ అహంకారం, ప్రజలను బెదిరించి భయభ్రాంతులకు గురిచేయడం, చైర్ పర్సన్ మరియు కౌన్సిలర్స్ కు ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడం, వారి తీర్మానాలను లెక్క చెయ్యకపోవడం, మున్సిపాలిటీ అధికారులను, సిబ్బందిని బెదిరించడం జరుగుతుందని ఈరోజు క్యాతనపల్లి మున్సిపాలిటీ ప్రజలకు బి ఆర్ యస్ (దీ=హా) పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రెస్ మీట్ నిర్వహించి చెప్పారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నపుడు ఇదే కమిషనర్ మురళి కృష్ణను ఇక్కడి నుండి పంపాలని క్యాతనపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు మంత్రి వివేక్ వెంకటస్వామి పైన ఒత్తిడి తెచ్చి ట్రాన్స్ఫర్ చేయించారు. ఇదే నియోజకవర్గం లో ఉన్న చెన్నూర్ మున్సిపాలిటీ కి బదిలీ చేపించి కొంతమంది బ్రోకర్లు లాభం పొందారు. కానీ చెన్నూర్ మున్సిపాలిటీ లో కాంగ్రెస్ పార్టీ పురపాలక సంస్థ గెలుపొందిన తర్వాత వారితో గొడవ పడి అక్కడి ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని మళ్ళీ మంత్రి పైన ఒత్తిడి తెచ్చి అక్కడి నుండి ఇల్లందు బదిలీ చేయించారు. గమ్మత్తైన విషయం ఏమిటంటే మళ్ళీ కొంత మంది బ్రోకర్లు వెళ్ళి మంత్రి వివేక వెంకటస్వామి నీ బతిమిలాడి మళ్ళీ ఇక్కడే పోస్టింగ్ ఇప్పించారు. ఆరోజు వెళ్లగొట్టింది కాంగ్రెస్ పార్టీ నాయకులే మళ్ళీ తీసుకొచ్చింది అదే నాయకులు, దీంట్లో ఏం మత్లబ్ ఉందో ప్రజలే ఆలోచించాలి. గవర్నమెంట్ అధికారులు ఈరోజు ప్రజలు సుస్తీ కడితే వాటి నుండి జీతం వస్తుందని మరువొద్దు. ప్రజలను పీడించుకుతీనే మురళి కృష్ణ లాంటి అధికారులు ఆలోచించాలి. ఇటు ప్రజలను ఇబ్బంది పెడుతూ, పనులను అడ్డుకుంటూ, ప్రజాప్రతినిధులను గౌరవించకుండా అహంకారంతో ఒంటెద్దు పోకడలతో పోతున్నటువంటి అరహత లేని కమిషనర్ మురళి కృష్ణను ఏం చేద్దాము, కేతన్ పల్లి మున్సిపాలిటీ ప్రజలే ఆలోచించాలని అన్నారు.

అవినీతి ఆరోపణలు ఎదుర్కొని గతంలో కేతనపల్లి మున్సిపాలిటీ నుండి చందూరు మున్సిపాలిటీకి వెళ్లి అక్కడ కూడా ప్రజలతో ప్రజాప్రతి నిధులతో గొడవలు పడి మళ్లీ అవినీతి ఆరోపణలతో బదిలీ అయినటువంటి అధికారిని మరల రెండోసారి కేతనపల్లి మున్సిపాలిటీకి తీసుకువచ్చి క్యాతంపల్లి మున్సిపాలిటీ ప్రజలను ఈ ప్రాంతాన్ని ఏమి చేద్దామని ఆలోచిస్తున్నారని మంత్రి వివేక్ వెంకటస్వామి ని సూటిగా ప్రశ్నించారు. అదేవిధంగా మీకు ఈ ప్రాంతం ప్రజల పైన చిత్తశుద్ధి ఉండి ప్రజలకు మేలు చేద్దాం అనుకుంటే తక్షణమే ఇలాంటి అనార్హ అనార్హుడైన అహంకారి అవినీతిపరుడ్ని తక్షణమే ఇక్కడి నుండి బదిలీ చేసి ఈ ప్రాంత ప్రజలకు మేలు చేయాలని మరియు ఎలాంటి గొడవలు లేకుండా శాంతి భద్రతలను కూడా కాపాడే బాధ్యత మీరే తీసుకోవాలని మంత్రి ని కోరారు. పోలీస్ శాఖ కూడా కేసుల విషయంలో సాక్షులుగా సంతకాలు చేసినటువంటి వారిపై కేసులు నమోదు చేసి సాక్షులను భయభ్రాంతులకు గురి చేయొద్దని ఏ పార్టీ అధికారంలో ఉన్న మీరు ని నిష్పక్షపాతంగా విచారణ జరిపించి తగు న్యాయం చేయాలని వారిని కోరారు. కమిషనర్ పెట్టినటువంటి కేసు వెంటనే ఎఫ్ఐఆర్ చేసి మేము పెట్టినటువంటి కంప్లైంట్ పైన ఎలాంటి ఎఫ్ఐఆర్ చేయకపోవడం నిజంగా బాధాకరమని ఒకవేళ మా బిఆర్ఎస్ పార్టీకి న్యాయం చేయలేకపోతే కచ్చితంగా న్యాయస్థానాన్ని ఆశ్రయించి కమిషనర్ పైన కేసు నమోదయ్యేలా మా లీగల్ సెల్ నుండి సహాయం తీసుకుంటామని అన్నారు. క్యాతనపల్లి ప్రజలు మీరు ఇలాంటి అధికారులకు భయపడొద్దని వారు మీ ఇంటి నిర్మాణాన్ని ఆపేసి డబ్బులు ఇవ్వాలని బెదిరిస్తే మీరు మున్సిపల్ చైర్ పర్సన్ ని గాని పోలీస్ స్టేషన్ ని గాని జిల్లా కలెక్టర్ ని గాని ఆశ్రయించాలే తప్ప అవినీతి అధికారులకు భయపడి డబ్బులు ఇస్తే కేతనపల్లి మున్సిపాలిటీలో అవినీతి తాండవం చేస్తుందని పేద తరగతి మధ్యతరగతి కుటుంబాలకు అన్యాయం జరుగుతుందని, ప్రజలందరూ ఆలోచించాలని కోరారు. కౌన్సిలర్ ఫోన్ చేసి వార్డులో చెత్త పేరుకుపోయిందని డ్రైనేజ్ ప్రాబ్లం ఉందని తగు అధికారులకు చెప్పిన వారు స్పందించకపోవడం మరియు కమిషనర్ పంపియొద్దని చెప్పడం చాలా విడ్డూరంగా ఉంది. క్యాతనప్పలి మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్నటువంటి దాదాపు అందరూ అధికారులకు, వార్డు అసిస్టెంట్లకు మెమోలు జారీ చేసి వారందరినీ భయభ్రాంతులకు గురిచేసి మున్సిపాలిటీని తన గుప్పిట్లో పెట్టుకొని ఒక నియంతల పరిపాలించాలని ఆలోచిస్తున్నటువంటి అర్హత లేని కమీషనర్ మురళి కృష్ణకు కచ్చితంగా ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ అధ్యక్షులు కంభగోని సుదర్శన్ గౌడ్, కౌన్సిలర్స్ భూమన్న గౌడ్, వెన్నంక శ్రీను, కృపానందం, బొబ్బర స్వర్ణలత, , సీనియర్ నాయకులు రాముడి కుమార్, గడ్డం రాజు, వేముల వెంకటేష్, ఆర్నె సతీష్, రజియా, రాజేశ్వరి, గడ్డం రవీందర్ , అసనవేని సత్యనారాయణ, పిల్లి సతీష్, మాజీ ప్రజాప్రతినిధులు జిలకర మహేష్, యువ నాయకులు రమేష్ రెడ్డి, రాముడి లక్ష్మి కాంత్, కొండ కుమార్, నస్పురి శివ, కూర్మ దినేష్, కిరణ్ కుమార్, ఓదెలు సతీష్,రఘు, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఆదివాసుల దినోత్సవానికి 2 లక్షలు కేటాయించి ఘనంగా నిర్వహించాలి.

## రాష్ట్ర గిరిజన నాయకుడు శ్రీను నాయక్......




ఆదివాసీల దినోత్సవానికి ప్రతి జిల్లా కేంద్రానికి సుమారుగా 2 లక్షలు కేటాయించి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని
గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.శ్రీను నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధి
నరసరావుపేట/

ప్రపంచములో అందరికంటే ఎక్కువగా దోపిడికి గురి అవుతున్నది గిరిజన ప్రజలే, అందుకు ప్రధాన కారణం విద్య, ఆర్థిక అసమానతలు, అమాయకత్వం, సామాజిక స్పృహ లేకపోవడం గిరిజనుల అభివృద్ధి కోసం ప్రభుత్వాలు ఎన్ని సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టినా అవి గిరిజనులకు అందని ద్రాక్షా గానే ఉంది. దీని వలన గిరిజన ప్రజలు మరింత ఆర్థిక సంక్షోభంలోకి నెట్టబడుతున్నారు. గిరిజనుల జీవనోపాధి కోసం జీవించే హక్కు కోసం తమకు రావలసిన హక్కు కోసం నిరంతరం పోరాటాలు చేయడం ఫలితంగానే 1993 ఆగష్టు 9న అంతర్జాతీయ గిరిజన దినోత్సవంగా జరుపుకోవాలని ఐక్యరాజ్యసమితి గుర్తించి ప్రకటించటమైనదని గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. శ్రీను నాయక్ అన్నారు. మంగళవారం నరసరావుపేట సిపిఐ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశ నిర్వహించారు. ఈ నేపద్యంలోనే ఐక్యరాజ్యసమితి కొన్ని అంశాలను గుర్తించిందని వాటిలో

1. స్వయం నిర్ణయామిక హక్కు,
2. ప్రభుత్వ జాతీయ కార్య కలాపాలలో పాల్గోనే హక్కు
3. వివక్ష నుంచి స్వేచ్ఛ హక్కు,
4. ఒక నిర్దిష్ట, విశిష్ట సమానంగా మనుగడ సాధించేందుకు
5. గిరిజనులకు అవకాశాలు సన్నగిల్లడం, విశిష్టత, విద్య, వైద్యం, సమాచారం, శ్రమ హక్కులు,
6. అభివృద్ధి, ఇతర ఆర్థిక సాంఘీక హక్కులతు, భూమి, ఇతర వనరులపై హక్కులు, 7. స్వంత వ్యవస్థలను నిర్వహించుకునే హక్కులను

ఐక్యరాజ్యసమితి గుర్తించి తీర్మాణం చేయడంలో అన్ని దేశాల సంతకాలు పెట్టాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు.
ప్రభుత్వాలు నూతన ఆర్థిక విధానాల పేరుతో చేస్తున్న చట్టాలు ఎన్ని తెచ్చినా, శాసనాలు, ఎన్ని అమలు చేసినా గిరిజనులకు ఉన్న హక్కులు అమలు పరచటంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్నటువంటి గిరిజిన ప్రజలు వారి.. వారి అవకాశాలను బట్టి కొంత మంది అడవులలో వ్యవసాయం చేసుకొంటున్నారు, మరికొంత మంది చిన్న.. చిన్న తండాలను, గుడాలను ఏర్పాటు చేసుకుంటున్నారు. అతి తక్కువ మంది పట్టణాలల్లో నివాసాలుగా ఉంటున్నారు. ఈ విధంగా జీవన విధానంలో మార్పులు వస్తున్నప్పటికి మన గిరిజన సంస్కృతిక సాంప్రదాయాలను కాపాడు కోవలసిన అవసరం, ఆవస్యకత ఎంతైనా ఉందన్నారు.

భారత రాజ్యాంగములోని 5వ మరియు 6వ షెడ్యులలో గిరిజనులకు భూమిని సొంతం చేసుకునే హక్కు చట్టపరంగా పత్రాలు సైతం కల్పించినప్పటికీ, భూమి పై హక్కులను నిర్వీర్యం చేయడానికి ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయి. స్వయం పరిపాలన చేసుకునే అధికారం ఉన్నప్పటికి అదే విధంగా మౌళికమైన అంశాలపైన స్వతంత్ర ప్రతిపత్తి ఉన్నప్పటికి స్వతంత్ర్యం వచ్చి ఏళ్ళు గడుస్తున్న, పార్లమెంటు, శాసన సభలను ఎలాంటి చర్చలు చేయకుండా అలాంటి విషయాలు గిరిజన ప్రజలకు తెలియకుండా పాలక వర్గాలు కుట్ర పూరితంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు.

రాష్ట్ర ప్రభుత్వం ఈనెల తొమ్మిదో తేదీన నిర్వహిస్తున్న ఆదివాసుల దినోత్సవం కంటితుడువుగా కాకుండా అన్ని జిల్లా కేంద్రాల్లో ఘనంగా నిర్వహించాలన్నారు. ప్రతి జిల్లా కేంద్రానికి సుమారుగా 2 లక్షల రూపాయలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట గిరిజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి కొయ శ్రీను, సహాయ కార్యదర్శి పాలపర్తి వెంకటలక్ష్మి, ఉపాధ్యక్షులు పాలపర్తి శ్రీనివాసరావు, మహిళా నాయకురాలు మొగిలి అనురాధ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఆటో చక్రాల కింద పడి రెండు సంవత్సరాల బాలుడు దుర్మరణం





హైదరాబాద్ స్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి ఆగస్టు 4
రంగనాయకుల కాలనీ మామిడిపల్లి బాలాపూర్ మండల్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం కింద భోజనం సప్లై చేసే ఆటో చక్రాల కింద పడి రెండు సంవత్సరాల చిన్నారి బాలుడు రాగి రవితేజ సన్నాఫ్ రాగి కాసిం కుమారుడు,రాగి రవితేజ సన్నాఫ్ రాగి కాసిం కుమారుడు దుర్మరణం చెందినట్లు తెలిసింది.దీనిపైన పాడి షరీఫ్ ఎస్ హెచ్ ఓ లక్ష్మీనారాయణ రెడ్డి గారు,దీనిపైన పాడి షరీఫ్ ఎస్ హెచ్ ఓ లక్ష్మీనారాయణ రెడ్డి గారుదీనిపైన పాడి షరీఫ్ ఎస్ హెచ్ ఓ లక్ష్మీనారాయణ రెడ్డి గారు దర్యాప్తు చేయగా,స్థానిక మాజీ కార్పొరేటర్ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన పథకం సప్లై చేసే మన్న ఫౌండేషన్ ప్రతినిధులతో చర్చలు జరిపి బాధ్యత కుటుంబానికి 5 లక్షల నష్టపరిహారం ఇచ్చేటట్టుగా ఒప్పించారు.దీనిపట్ల స్థానికులు మరియు బాధితులు బాధిత కుటుంబ సభ్యులు పోలీసులకి కృతజ్ఞతలు తెలియజేశారు.

# భద్రాచలంలో తెలుగు రాష్ట్రాల భజన పోటీల్లో చల్లగరిగ శివరామకృష్ణ భజన మండలికి ఘన సత్కారం



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, చిట్యాల మండలం: భద్రాచలంలో నిర్వహించిన తెలుగు రాష్ట్రాల భజన పోటీల సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా, చిట్యాల మండలం, చల్లగరిగ గ్రామానికి చెందిన శివరామకృష్ణ భజన మండలి సభ్యులు తమ ప్రతిభతో విశేష గుర్తింపు పొందారు. ఈ సందర్భంగా భజన మండలి సభ్యులను ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త డాక్టర్ కె. కృష్ణచైతన్య స్వామీజీ ఘనంగా సత్కరించి, ప్రశంసాపత్రాన్ని అందజేశారు. భజన సంప్రదాయాన్ని పరిరక్షిస్తూ ఆధ్యాత్మిక విలువలను ప్రజల్లో చాటిచెప్పడంలో మండలి సభ్యులు చేస్తున్న సేవలు అభినందనీయమని స్వామీజీ ప్రశంసించారు. ఈ సత్కారం చల్లగరిగ గ్రామంతో పాటు జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు గర్వకారణంగా నిలిచిందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని మరిన్ని విజయాలు సాధించాలని గ్రామ పెద్దలు, భక్తులు భజన మండలి సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

# జూకల్ లక్ష్మీ విద్యానికేతన్ స్కూల్‌లో అంగరంగ వైభవంగా బోనాల వేడుకలు



జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం జూకల్ గ్రామంలోని లక్ష్మీ విద్యానికేతన్ స్కూల్లో బోనాల పండుగ వేడుకలను మంగళవారం అత్యంత వైభవంగా నిర్వహించారు.

తెలంగాణ సాంప్రదాయ సంస్కృతిని ప్రతిబింబించేలా విద్యార్థులు బోనాలు సమర్పిస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, జానపద నృత్యాలు, బోనాల వేషధారణలు అందరినీ ఆకట్టుకున్నాయి. చిన్నారులు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా ప్రదర్శనలు ఇవ్వడంతో తల్లిదండ్రులు, అతిథులు వారిని అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తరాల జనార్ధన్ మాట్లాడుతూ, విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించడం కూడా విద్యాసంస్థల బాధ్యత అని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సాంస్కృతిక విలువలను పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ స్వాత్విక, పద్మ, స్వప్న, , దివ్య, మాధురి, మాలత, తదితరులు, విద్యార్థుల, వారి తల్లిదండ్రులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# అమంగల్‌లో విజిబుల్ పోలీసింగ్..

## ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఆగస్టు 4:-
ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పరిధిలోని అమంగల్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో మంగళవారం షాద్‌నగర్ రోడ్డులో విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల్లో భద్రతా భావన పెంపొందించడం, ట్రాఫిక్ నిబంధనల అమలును కట్టుదిట్టం చేయడం లక్ష్యంగా ఈ ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా రహదారిపై సంచరించిన వాహనాలను పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేసి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకున్నారు. తనిఖీల్లో ట్రాఫిక్ నిబంధనలు పాటించని 25 మంది వాహనదారులపై ఈ-చలాన్లు నమోదు చేశారు. అలాగే గతంలో విధించిన 12 పెండింగ్ ఈ-చలాన్లను పరిష్కరించి మొత్తం రూ.3,200 జరిమానా వసూలు చేశారు. వాహనాల పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్‌లు, బీమా వివరాలను పరిశీలించడంతో పాటు నిబంధనలు ఉల్లంఘించే వారిని హెచ్చరించారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలని, ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని పోలీసులు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వాహనాలు నడిపి తమతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడాలని సూచించారు.
కార్యక్రమంలో అమంగల్ ఎస్‌హెచ్‌వో ఎస్. వెంకటేశ్వర్లు పాల్గొని వాహనదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి ట్రాఫిక్ భద్రతపై సూచనలు చేశారు. ఈ తనిఖీల్లో అమంగల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# రేవంత్ రెడ్డి గారిపై అవాకులు చెవాకులు పేలుతున్న కేటీఆర్ తస్మాత్ జాగ్రత్త

ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి వ్యాఖ్యలను వక్రీకరించి రాజకీయ లబ్ధి కోసం కేటీఆర్ మాట్లాడటం సరికాదు. గతంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఇంజినీరింగ్ వ్యవస్థ, విద్యార్థులపై చేసిన వ్యాఖ్యలను ముందుగా గుర్తు చేసుకోవాలి. యువతను, విద్యార్థులను మోసం చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వమే. ప్రజాపాలనలో ఇప్పటికే దాదాపు 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయడంతో పాటు, స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా ప్రైవేట్ రంగంలోనూ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న ఘనత రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వానిదే. సంగ్రామ సభలు, ప్రెస్‌మీట్లు పేరుతో యువతను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను కేటీఆర్ మానుకోవాలి. మీరు ఇలాగే చేస్తే ప్రజలు మరోసారి మీకు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరిస్తున్నాం.

బి జక్కిడి శివచరణ్ రెడ్డి
రాష్ట్ర అధ్యక్షులు
తెలంగాణ యువజన కాంగ్రెస్


RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
5 బుధవారం ఆగస్టు 2026

## మన్సూరాబాద్ చిన్న చెరువులోకి వర్షపు నీరు చేరడం చుట్టు ప్రక్కల 20 పైగా కాలనీలకు శుభసూచకం - మాజీ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి గారు



ఈరోజు మార్నింగ్ వాక్ లో భాగంగా మన్సూరాబాద్ లో నిన్న రాత్రి కురిసిన వర్షానికి చిన్న చెరువులోకి వర్షపు నీరు భారీగా చేరడం చూసి సంతోషం వ్యక్తం చేసిన మాజీ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి గారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా చిన్న చెరువులోకి వినాయక నగర్ మధురా నగర్, భవాని నగర్, సెంట్రల్ బ్యాంక్ కాలనీల మీదుగా వచ్చే వర్షపు నీటిని చిన్న చెరువులోకి మళ్లించే పనులు జరుపగా నిన్న కురిసిన వర్షానికి వర్షపు నీరు భారీగా చేరడం సంతోషకరమైన విషయమని చిన్న చెరువులోకి నీరు చేరడంతో చుట్టూ ఉన్న రాక్‌టౌన్ కాలనీ, లక్ష్మి నగర్ కాలనీ, విశాలాంధ్ర కాలనీ, ఓల్డ్ మన్సూరాబాద్, సాయి నగర్ కాలనీ మొదలగు సుమారు 20 పైగా కాలనీలకు భూగర్భ నీటి సమస్య ఉండదని తెలిపారు. అధికారులు మన్సూరాబాద్ అయ్యప్ప దేవాలయం, మజీద్ నుండి వచ్చే వర్షపు నీటిని కూడా నాళా పనులు త్వరగా పూర్తి చేసి చిన్న చెరువులోకి మళ్లించినట్టయితే చిన్న చెరువు త్వరగా నిండుతుందని కోరారు.

## అంబర్ పేట్ బోనాలకు మహేష్ కుమార్ గౌడ్ ను ఆహ్వానించిన కాంగ్రెస్ నేతలు



హైదరాబాద్, ఆగస్టు 04: తెలుగు సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా తెలంగాణ బోనాలు నిలుస్తాయని పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ఆషాడ మాస బోనాల సందర్భంగా అంబర్ పేట్ లో నిర్వహించే బోనాల పండుగకు ముఖ్యఅతిథిగా హాజరు కావాలని కోరుతూ.. కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తొలుపునూరి కృష్ణ గౌడ్,అంబర్ పేట్ మహంకాళి దేవస్థాన కమిటీ ప్రధాన కార్యదర్శి బింది మల్లికార్జున గౌడ్, కాంగ్రెస్ యువ నేత దిలీప్ కుమార్ నేత తదితరులు మహేష్ కుమార్ గౌడ్, సిడబ్ల్యుసి వర్కింగ్ కమిటీ సభ్యుడు గిరుగు రుద్రరాజ్ లను మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో బోనాలు అత్యంతగా వైభవంగా జరుపుకోవడం సంప్రదాయంగా వస్తుందని తెలిపారు. దేవాలయ అలంకరణ కోసం ప్రభుత్వం బోనాల పండుగకు ప్రత్యేక నిధులను కేటాయించిందన్నారు. తెలంగాణ ప్రజలు బోనాలను ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## యూత్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాయిని..

హైద్రాబాద్ ఎస్టేట్ ప్రతినిధి భాస్కర్ హన్మకొండ
తేదీ: 04-08-2026,వరంగల్ పశ్చిమ నియోజకవర్గం.

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 50వ డివిజన్ దీన్‌దయాళ్ నగర్ కాలనీలో రూ.25 లక్షల వ్యయంతో నిర్మించనున్న యూత్ కమ్యూనిటీ హాల్‌కు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి మంగళవారం రాత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కాలనీకి చేరుకున్న ఎమ్మెల్యేకు స్థానిక ప్రజలు, యువకులు, మహిళలు ఘన స్వాగతం పలికి పూలమాలలతో సత్కరించారు.అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ, 25 ఏళ్లుగా దీన్‌దయాళ్ నగర్ కాలనీవాసులు ఎదురుచూస్తున్న కమ్యూనిటీ హాల్ కల నేడు సాకారమైందని అన్నారు. కాలనీవాసులు ఎన్నో సంవత్సరాలుగా కమ్యూనిటీ హాల్ లేక సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ విషయాన్ని తన దృష్టికి తీసుకురాగానే వెంటనే రూ.25 లక్షల నిధులు మంజూరు చేయించి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని ప్రతి డివిజన్‌లో అభివృద్ధి పనులను వేగవంతంగా చేపడుతున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎన్నో సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోని దీన్‌దయాళ్ నగర్ కాలనీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. కాలనీలో అంతర్గత సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీలు, ఇతర మౌలిక సదుపాయాలను కల్పించామని, ప్రజలకు అవసరమైన ప్రతి అభివృద్ధి పనిని దశలవారీగా పూర్తి



చేస్తున్నామని చెప్పారు.యువతకు సామాజిక, విద్యా, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు ఈ యూత్ కమ్యూనిటీ హాల్ ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్న ఎమ్మెల్యే, భవిష్యత్‌లో కూడా కాలనీ అభివృద్ధికి అవసరమైన ప్రతి పనిని చేపడతామని హామీ ఇచ్చారు. హామీలు ఇవ్వడం మాత్రమే కాకుండా వాటిని చేతల్లో చూపిస్తూ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామని, గత రెండున్నర సంవత్సరాల్లో నియోజకవర్గంలో సుమారు 90 శాతం అభివృద్ధి పనులు పూర్తి చేశామని తెలిపారు. వందల కోట్ల రూపాయలతో రోడ్లు, డ్రైనేజీలు, కమ్యూనిటీ భవనాలు, ఇతర మౌలిక వసతుల అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు.

గత పదేళ్లలో చేపట్టని అనేక అభివృద్ధి కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రతి డివిజన్ అభివృద్ధే తమ లక్ష్యమని, ముఖ్యంగా కాలనీల సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించి అవసరమైన నిధులు కేటాయిస్తున్నామని చెప్పారు.దీన్‌దయాళ్ నగర్ కాలనీవాసులు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఇంటి నెంబర్ల సమస్య పరిష్కారానికి కూడా రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే తెలిపారు. కాలనీ ఎఫ్‌టీఎల్ (ఖీూ) పరిధిలో ఉండటం వల్ల కొంత జాప్యం జరిగిన మాట వాస్తవమేనని, అయితే ప్రభుత్వం ఈ అంశంపై అత్యంత సీరియస్‌గా దృష్టి సారించి చట్టపరమైన పరిష్కారం ద్వారా కాలనీవాసులకు పూర్తి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటోందని చెప్పారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఇల్లు లేని ప్రతి అర్హ కుటుంబానికి స్వంత ఇంటి కలను సాకారం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. ఇప్పటికే వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో సుమారు మూడు వేల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి లబ్ధిదారులకు అందజేశామని గుర్తు చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ దశలవారీగా ఇళ్లు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రతి రోజు తన క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహిస్తూ, వచ్చిన ప్రతి ఫిర్యాదును వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారమే తన ప్రధాన బాధ్యతగా భావిస్తున్నానని అన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బట్టి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ నెక్కొండ కిషన్, మామిళ్ల రాజు, 50వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ అఫ్సర్ పాషా, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, యువజన నాయకులు, మహిళలు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## HNK__ ఆగస్టు 6న ప్రొఫెసర్ జయశంకర్ ఫోటో ఎగ్జిబిషన్

రిపోర్టర్: హైద్రాబాద్ ఎస్టేట్ ప్రతినిధి భాస్కర్ హన్మకొండ

తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి సందర్భంగా ఆగస్టు 6న ప్రత్యేక ఫోటో ఎగ్జిబిషన్ నిర్వహించనున్నట్లు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ మానవ వనరుల అభివృద్ధి వేదిక కన్వీనర్ కొణతం కృష్ణ తెలిపారు. హనుమకొండ వరంగల్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాకతీయ యూనివర్సిటీ నాణుజజు సెమినార్ హాల్‌లో ఈ ఎగ్జిబిషన్ జరుగుతుందని పేర్కొన్నారు."విద్యార్థి దశ నుంచి తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త దాకా" అనే అంశంతో జయశంకర్ గారి చిన్ననాటి జీవితం, విద్యార్థి దశ, తెలంగాణ ఉద్యమంలో ఆయన పోషించిన పాత్రను ప్రతిబింబించే అరుదైన ఫోటోలను ప్రదర్శిస్తామని చెప్పారు. తెలంగాణ ఉద్యమ చరిత్రను యువతకు చేరవేయడమే ఈ ఎగ్జిబిషన్ ముఖ్య ఉద్దేశమని




పేర్కొంటూ, ప్రజలు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## వికారాబాద్ జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా నేడు జిల్లా ఉమెన్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు.

### - స్టేషన్‌లోని పనితీరు, నమోదైన కేసుల విచారణ పురోగతి, మహిళా బాధితులకు అందిస్తున్న సేవలు మరియు రికార్డుల నిర్వహణ తదితర అంశాలను ఆమె సమగ్రంగా సమీక్షించారు

హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధి హైదరాబాద్

. ఈ సందర్భంగా స్టేషన్‌లో నమోదైన కేసుల వివరాలు, పెండింగ్ కేసుల ప్రస్తుత స్థితి, దర్యాప్తు పురోగతి, బాధితులకు అందిస్తున్న ఉచిత న్యాయ సహాయం, కౌన్సెలింగ్ ప్రక్రియ మరియు భరోసా కేంద్రంతో అధికారుల సమన్వయంపై ప్రత్యేక దృష్టి సారించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.సమీక్షా సమావేశంలో ఎస్పీ గారు మాట్లాడుతూ... మహిళలపై జరిగే వేధింపులు, గృహహింస, కట్న వేధింపులు వంటి ఫిర్యాదులపై అధికారులు అత్యంత సున్నితంగా, వేగవంతంగా స్పందించాలని ఆదేశించారు. ప్రతి ఫిర్యాదును చట్టపరంగా, నిష్పక్షపాతంగా విచారించి బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. కేసుల విచారణలో ఎలాంటి ఆలస్యం వహించకూడదని, క్షేత్రస్థాయి ఆధారాలను సేకరించడంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని స్పష్టం చేశారు. అలాగే, బాధితులకు సైకలాజికల్ కౌన్సెలింగ్ అందించడంలోనూ, వారికి పునరావాసం కల్పించడంలోనూ భరోసా కేంద్రాల సేవలను సమర్థవంతంగా వాడుకోవాలని సూచించారు.స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, రికార్డుల సరైన నిర్వహణ, డిజిటల్ నమోదు విధానం మరియు సిబ్బంది పనితీరును పరిశీలించిన ఎస్పీ గారు ప్రజలకు మరింత మెరుగైన, జవాబుదారీతనంతో కూడిన సేవలు అందించాలని కోరారు. మహిళల్లో పోలీసు వ్యవస్థపై నమ్మకాన్ని పెంపొందించేలా స్నేహపూర్వక వాతావరణంలో సేవలు అందించాలని, స్టేషన్‌కు వచ్చే ప్రతి బాధితురాలిని గౌరవంగా, సానుభూతితో పలకరించి ధైర్యం చెప్పాలని సిబ్బందికి మార్గదర్శనం చేశారు. రాత్రివేళల్లో మరియు అత్యవసర సమయాల్లో మహిళల రక్షణ కోసం డయల్ 100/112 మరియు షీ టీమ్స్ (SHE Teams) సేవలను మరింత విస్తృతం చేయాలని ఆదేశించారు.







ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ శ్రీ రాజేష్ మీనా, ఖూా గారు, ఉమెన్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎం. వెంకటేశం గారు, ఎస్సైలు, సబ్-ఇన్‌స్పెక్టర్లు, ఇతర అధికారులు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

